

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

శుక్రవారం,24 అక్టోబర్ 2025

8 పేజీలు


# నేడు ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు సెలవు

- భారీ వర్షాల నేపథ్యంలో శిథిలావస్థలో ఉన్న గృహాల వారు అప్రమత్తంగా ఉండాలి
- ప్రజల కోసం కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ నెంబర్ 08816-299219



**భీమవరం,మేజర్‌న్యూస్ :** పశ్చిమగోదావరి జిల్లాలో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు పట్ల జిల్లా యంత్రాంగం, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.గండి పడే అవకాశం ఉన్న కాలువలు, చెరువులు, నదీ పరివాహ ప్రాంతాన్ని నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.స్థానికంగా కురుస్తున్న వర్షాలుపట్ల పూర్తిఅప్రమత్తంగా ఉండటమే కాకుండా ఉన్నత అధికారులకుతక్షణంసమాచారం అందించాలని అన్నారు.లోతట్టు ప్రాంతాల ప్రజలకు అవసరం మేరకు సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. పంటలు రక్షించుకునే విధంగా రైతులకు తగు సూచనలు జారీ చేయాలన్నారు. చెరువులు, నదులు వాటి ప్రవాహం ఆధారంగా దాటుటకు, ఈదుటకు ప్రయత్నించవద్దని సూచించారు. వర్షాలు ఉన్నప్పుడు, తర్వాత కూడా తాగునీరు కలుషితం కాకుండా అన్ని చర్యలు చేపట్టాలని మున్సిపల్, పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. ఇబ్బందికరంగా ఉన్న విద్యుత్ స్థంబాలు, కరెంట్ షాక్ కు అవకాశం ఉన్న వాటిని గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యుత్ స్థంబాలు, చెట్లు వంటివి పడినపుడు తక్షణం తొలగించాలని అన్నారు. గర్భిణీలు, అత్యవసర వైద్య సేవలు అవసరం ఉన్నవారిని తక్షణం ఆసుపత్రులకు తరలించాలని ఆదేశించారు. అత్యవసర శస్త్ర చికిత్సలకు విద్యుత్ అంతరాయం ఉండకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సముద్రంలోకి వేటకు ఎవరు వెళ్లవద్దని, వేటకు వెళ్ళిన వారు 24వ తేదీ లోపుగా ఒడ్డుకు చేరుకోవాలని సూచించారు.ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగరాదని స్పష్టం చేశారు. భారీ వర్షాలు నేపథ్యంలో ఈ నెల 24వ తేది శుక్రవారం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు సెలవును ప్రకటిస్తూ ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

- తరువాయి 2లో..

# 2 నుంచి ఎంపీ పుట్టా మహేష్ నార్వే పర్యటన

- లింగ సమానత్వంపై నాలెడ్జ్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్



**ఢిల్లీ/ఏలూరు,మేజర్‌న్యూస్ :** లింగసమానత్వం, మహిళా సాధికారతపై ఐక్య రాజ్యసమితి మహిళా విభాగం ఆధ్వర్యంలో నార్వే ప్రభుత్వ సహకారంతో, ఆదేశ రాజధాని ఓస్లోలో నవంబర్ 2నుంచి 8వరకూ జరగబోయే సదస్సు,నార్వే ప్రభుత్వం నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలకు ఎంపీ పుట్టామహేష్‌కుమార్ హాజరవుతున్నారు. ఈసదస్సుకు ఆహ్వానిస్తూ గతనెల 24న ఎంపీకి ఆహ్వానం అందగా, భారతదేశం తరపున ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సహా ఏడుగురు ఎంపీల బృందాన్ని కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసింది. తాజాగా నార్వే పర్యటనకు అధికారికంగా అనుమతిస్తూ కేంద్ర ప్రభుత్వం నుంచి

- తరువాయి 2లో..

# జలమయమైన బస్టాండ్ - ప్రయాణికుల కష్టాలు





**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** పాలకొల్లులో భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలన్నీ జలమాయ్యాయి, ముఖ్యంగా బస్టాండు వర్షము నీరుతో నిండిపోవడంతో బస్సు ఎక్కే ప్రయాణికులకు దిగే ప్రయాణికులకు తీవ్ర అంతరాయం కలిగింది, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతో ఈపరిస్థితి ప్రతి వర్షానికి ప్రయాణికులకు ఆటంకంగా మారింది, మున్సిపల్ కమిషనర్ దీనిపై శ్రద్ధ తీసుకుని చర్యలు

- తరువాయి 2లో..

# రాష్ట్ర శాసనసభ ఎస్‌సి కమిటీ మెంబర్‌గా ఎమ్మెల్యే రోషన్ కుమార్



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర శాసనసభ షెడ్యూల్ కులాల కమిటీ మెంబర్‌గా ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్‌ను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు గురువారం పలువురు కూటమి నాయకులు ఎమ్మెల్యేని అభినందించారు.జంగారెడ్డిగూడెం పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్, మండల ప్రెసిడెంట్ సాయిల సత్యనారాయణ, దేశం నాయకులు పరిమి సత్తిపండు, రావూరి కృష్ణ, మండవ లక్ష్మణరావు, డాక్టర్ దాసరి శ్యాంచంద్రశేషు, పాతూరి అంబేద్కర్, బొబ్బరరాజ్‌పాల్, కుమార్ చెరుకూరి శ్రీధర్, డాక్టర్ రాజాన సత్యనారాయణ, తదితరులు ఎమ్మెల్యే రోషన్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# రూ.258 కోట్లతో 350 మైనర్ ఇరిగేషన్ చెరువుల మరమ్మత్తులకు ప్రతిపాదనలు

- సిద్ధం చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం
- ఇరిగేషన్,డ్వామా అధికారులతో వెట్రిసెల్వి టెలి కాన్ఫరెన్స్



**ఏలూరు,మేజర్‌న్యూస్ :**ఏలూరు జిల్లాలో రూ.258 కోట్ల రూపాయలతో మైనర్ ఇరిగేషన్ చెరువుల మరమ్మత్తులు, పునరుద్దరణ,పునర్నిమాణం (ఆర్ఆర్ఆర్) పనులకు సంబంధించి ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లో గురువారం మైనర్ ఇరిగేషన్ చెరువుల మరమ్మత్తులు, పునరుద్దరణ ,పునర్నిమాణం పనులు,భూగర్భ జలాల పెంపు,తదితర అంశాలపై అధికారులతో కలెక్టర్ టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 1513 మైనర్ ఇరిగేషన్ చెరువులు ఉండగా,వాటిలో మొదటిదశలో 175చెరువులకు మరమ్మత్తులు,

- తరువాయి 2లో..





# పెంటపాడు ఎంపీపీ కైవసం చేసుకున్న జనసేన

**పెంటపాడు,మేజర్‌న్యూస్ :** ఇటీవల కాలంలో పెంటపాడు మండల పరిషత్‌కు జరిగిన ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. 18 మందిలో 14 మంది వైఎస్ఆర్సిపి, ఇద్దరు జనసేన ఇద్దరు టిడిపి నాయకులు విజయం సాధించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పదిమంది ఎంపీటీసీలు జనసేన తీర్థం పుచ్చుకున్నారు. దీంతో జనసేన నాయకులు ఎంపీపీపై అవిశ్వాస తీర్మానం పెట్టక 14 మంది హాజరయ్యారు. జనసేన లో చేరిన పదిమంది, కూటమి నాయకులు నలుగురు అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా ఓటు వేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నలుగురు ఎంపీటీసీలు హాజరు కాలేదు.ఆర్డీవో సమక్షంలో

- తరువాయి 2లో..

# మహిళా దొంగ అరెస్టు

**ద్వారకాతిరుమల, మేజర్‌న్యూస్ :** విశాఖపట్నం జిల్లా, భీమిలి మండలం, తాళ్లవలస గ్రామానికి చెందిన గొడుగు సత్యవాణి భర్త నాగేశ్వరరావు అనే మహిళ తన 8 సం.ల వయస్సు గల కుమారుడితో కలసి రాళ్ళగుంట తన బంధువుల ఇంటికి గత నెల 28 వ తేదీన ఒక శుభ కార్యానికి హాజరై తిరిగి వెళుతూ, ద్వారకాతిరుమల బస్టాండులో బస్సు ఎక్కే క్రమంలో తన బ్యాగులోని బంగారువెండి నగలు కలిగిన పర్సును ఎవరో దొంగిలించి నట్లుగా పిర్యాదు ఇచ్చింది. ద్వారకాతిరుమల పోలిస్ స్టేషన్ నందు కేసు నమోదు అయింది. జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలు ప్రకారం, ఏలూరు అదనపు ఎస్పీ.సూర్యచంద్రరావు, ఏలూరు డీఎస్పీ డి.శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో, భీమడోలు సర్కిల్ ఇన్స్పెక్టర్ యు. జె. విల్సన్ పర్యవేక్షణలో, ద్వారకాతిరుమల ఎస్ ఐ టి. సుదీర్ వారి సిబ్బందితో కలసి సాంకేతిక పరిజ్ఞానంను ఉపయోగించి పై కేసులో మహిళా దొంగను ద్వారకా తిరుమల ఆర్టీసీ బస్టాండు వద్ద గురువారం అదుపులోకి తీసుకునిపై కేసులో చోరీ సొత్తును రికవరీ చేశారు. ముద్దాయిలు వేములపల్లి దుర్గ,వేములపల్లి శివకుమార్‌ను అరెస్టు చేశామన్నారు.

-స్వాదీనపర్చుకున్న సొత్తు - చిన్నపిల్లల బ్రేస్లెట్- చిన్నపిల్లల చైన్ (లవ్ షేప్ లాకెట్ గలది) గ్రీన్ రాయి పొదిగిన ఉంగరం, మాటీలు (1జత ) 5) చిన్నపిల్లల ఉంగరాలు-3 గ్రీన్ రాయి గలది ముత్యం గలది సాదా



ఉంగరం చెవి బుట్టలు (ఒకజత)- చెవి దిద్దులు,చెవి దిద్దులు (చిన్న) దిద్దులు (జూకాలు వెండి వస్తువులు వెండి జాలర్ల పట్టీలు (ఒక జత) వెండి చైను, చిన్న పిల్లల వెండి బ్రాస్లెట్,వెండి తాళం గుత్తి, వెండి రాఖీ ఉండి మొత్తం 33.5 గ్రాముల బంగారం వస్తువులు,117 గ్రాముల వెండి వస్తువులు అయి ఉన్నవి. రెండు బంగారు గాజులని, నెల్లూరు అట్టిక గోల్డ్‌లో పెట్టారు,వాటిని రికవరీచేయవలసి ఉందని సిఐ విల్సన్ తెలిపారు.

## జాతర పత్రికను ఆవిష్కరించిన మున్సిపల్ కో - ఆప్షన్ నెంబర్ ఎస్ఎమ్ఆర్




**ఏలూరు,మేజర్‌న్యూస్:** స్థానిక దక్షిణపువీధిలో నిర్వహిస్తున్న ఏలూరు సర్వజన సమ్మేళన జాతర-2025 పత్రికను సర్వజన సమ్మేళన జాతర కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు సన్నాయి మేళం వాయిద్యాలు, వేదమంత్రాల మధ్య నగరపాలక సంస్థ కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు ఆవిష్కరించారు. ఈనెల 31 వ తేదీన జరుగు ముడుపు కట్టే కార్యక్రమానికి హాజరుకావాలని నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్,ఎస్ ఎం ఆర్ పెదబాబు దంపతులను సర్వజన సమ్మేళన జాతర కమిటీ సభ్యులు ఆహ్వానించారు.

## మనవడు పుట్టినరోజు సందర్భంగా భిక్ష ఏర్పాటు

**టి.నర్సాపురం,మేజర్ న్యూస్ :** శ్రీ అన్నపూర్ణ విశాలాక్షి సమిత కాశీ విశ్వేశ్వర స్వామి వారి దివ్య క్షేత్ర ప్రాంగణంలో 22వ రోజు గురువారం మాల ధరించిన భక్తులకు అన్న ప్రసాదం తీగలవంచ గ్రామానికి చెందిన రామినేని భాస్కరరావు విజయవాడలో ఉంటున్న వారి మనవడు కాట్రగడ్డ తేజేశ్వర్ పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసినట్లు ఆల కమిటీ తెలిపారు. ఈ సందర్భంగా అన్నదాన కమిటీ సభ్యులు మాట్లాడుతూ దాతల సహకారంతో మాల ధరించిన భక్తులతో పాటు ఆలయానికి విచ్చేసిన భక్తులందరికీ అన్న ప్రసాదం ఏర్పాటు చేసినట్లు వివరించారు.

## బీటెక్ విద్యార్థి ఆత్మహత్య



జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్ : మైలవరంలోని ఓ ఇంజినీరింగ్ కాలేజీలో సివిల్ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థి గొర్రె అరవింద్ (22) ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. పశ్చిమ గోదావరి జిల్లా జంగారెడ్డిగూడెం మండలం దేవులపల్లి గ్రామానికి చెందిన అరవింద్ మైలవరంలోని ఓ ప్రైవేట్ హాస్టల్లో ఉంటూ బీటెక్ చదువుతున్నాడు. ఎందుకు చనిపోయాడు అనే విషయంపై వివరాలు సేకరిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## స్కూల్ బస్సు బోల్తా ఇద్దరు విద్యార్థులకు గాయాలు

### - డ్రైవర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ







**భీమవరం,మేజర్‌న్యూస్ :** భీమవరం వెస్ట్ ఫీల్డ్ స్కూల్ బస్సు పెదపుల్లేరు సమీపంలోని మేడపాడు వద్ద గురువారం ఉదయం బోల్తా పడింది ఈ ప్రమాదంపై ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి ఎస్.లక్ష్మణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనలో ఇద్దరు విద్యార్థులు గాయపడటంపై విచారం వ్యక్తం చేస్తూ, క్షతగాత్రులకు న్యాయం జరగాలని ఆయన డిమాండ్ చేశారు. అక్షర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థులను ఆయన పరామర్శించి, వారి తల్లిదండ్రుల నుంచి ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ "డ్రైవర్ నిర్లక్ష్యంగా బస్సు నడపడం వల్లే ఈ ప్రమాదం జరిగింది. రవాణా శాఖ అధికారుల నిర్లక్ష్యం ఫలితం అని పేర్కొన్నారు. రవాణా శాఖ అధికారులు ప్రమాదం జరిగిన తర్వాత కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘిస్తున్న విద్యాసంస్థల బస్సులు, ఆటోలను సీజ్ చేయాలని, ఈ ఘటనకు కారణమైన డ్రైవర్‌పై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పి.సాయి కృష్ణ,ఎన్.సాయి ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు సెలవు

మొదటిపేజి తరువాయి

- పిడుగుపాటుపై అవగాహన -పిడుగుపాటుపై ప్రజల్లో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. వర్షాలు కురిసే సమయంలో చెట్ల కింద, నీటి వసతులకు దగ్గరగా ఉండకుండా అందరికీ సమాచారం అందించాలని అన్నారు. రియల్ టైమ్ సమాచారం వస్తుందని, దానిని ప్రజలకు చేరే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు జిల్లా కలెక్టర్ కార్యాలయంతో పాటు డివిజన్ స్థాయిలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 08816-299219 ఫోన్ నంబరుతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలు సమాచారం అందించవచ్చని, సమాచారం పొందవచ్చని తెలిపారు.

## 2 నుంచి ఎంపీ పుట్టా మహేష్ నార్వే పర్యటన

మొదటిపేజి తరువాయి

ఏలూరు ఎంపీకి బుధవారం లేఖఅందింది. "నాలెడ్జ్ ఎక్చేంజ్" ప్రోగ్రాంలో భాగంగా జరిగే ఈ పర్యటనలో భారత ప్రతినిధి బృందం వారం రోజులపాటు నార్వేలోని ఓస్లో, ట్రోంసో నగరాల్లో పర్యటించనుంది.

## జలమయమైన బస్టాండ్ - ప్రయాణికుల కష్టాలు

మొదటిపేజి తరువాయి

తీసుకోవాలని పలువురు ప్రయాణికులు కోరుతున్నారు, డ్రైనేజీలపై షాపింగ్ కాంప్లెక్స్ లలో వ్యాపారులు మూసివేసి కట్టడాలు కట్టడంతో ఈపరిస్థితి నెలకొంది, అలాగే హౌసింగ్ బోర్డ్ కాలనీ, సిమ్మలు పేట లక్ష్మీ నగర్ పార్వతి నగర్ ఇలా అనేక లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి

## రూ.258 కోట్లతో 350 మైనర్ ఇరిగేషన్ చెరువుల మరమ్మత్తులకు ప్రతిపాదనలు

మొదటిపేజి తరువాయి

పునరుద్ధరణ, పునర్నిర్మాణాల పనులు చేపట్టేందుకు రూపొందించిన ప్రతిపాదనలను ప్రభుత్వానికి సమర్పించడం జరిగిందన్నారు. 2వ దశలో రూ.258 కోట్లతో 350 మైనర్ ఇరిగేషన్ చెరువులకు మరమ్మత్తులు, పునరుద్దరణ,పునర్నిమాణం పనులకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగిందని, వాటిని నిబంధనల మేరకు పరిశీలించి తుది ప్రతిపాదనలను ప్రభుత్వానికి సమర్పించాలని అధికారుల ను కలెక్టర్ ఆదేశించారు. మిగిలిన మైనర్ ఇరిగేషన్ చెరువులకు సంబంధించి మరమ్మత్తులు,పున రుద్దరణ, పునర్నిమాణం పనుల ప్రతిపాదనలపై రూపొందించాల్సిన ప్రతిపాదనలపై ప్రతీ వారం లక్ష్యాలను నిర్దేశించుకుని,ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. అదేవిధంగా 200 చిన్న తరహా సాగు, త్రాగునీటి చెరువుల ఫిల్లింగ్‌నకు సంబంధించి ప్రతిపాదనలను ప్రభుత్వానికి సమర్పించేందుకు చర్యలు తీసుకోవాలని డ్వామా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇరిగేషన్ శాఖ ఎస్ఈ దేవ ప్రకాష్,ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ఈ త్రినాధరావు, డ్వామా పీడీ సుబ్బారావు,భూగర్భ జల శాఖ డిడి పి.కోదండరావు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పెంటపాడు ఎంపీపీ కైవసం చేసుకున్న జనసేన

మొదటిపేజి తరువాయి

జరిగిన అవిశ్వాస తీర్మానంలో మెజార్టీ సభ్యులు జనసేనకు అనుకూలంగా చేతుల పైకెత్తి ఓటు వేయడంతో ఎంపీపీ జనసేన కైవసం చేసుకుంది. రానున్న రోజుల్లో జనసేన పార్టీకి చెందిన కట్టుబోయిన వెంకటలక్ష్మి ని ఏకగ్రీవంగా ఎన్నుకుంటామని జనసేన నాయకులు మైలవరపు పెదబాబు, కట్టుబోయిన కృష్ణ ప్రసాద్ ధనరాజు కూటమి నాయకులు తెలిపారు.

# గజ దొంగే దొంగ దొంగ అన్నట్టు ఉంది మాజీ సీఎం జగన్ మాటలు



– టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శేషు

**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** అబద్ధాలను, మోసాలను నిజాలుగా కళ్ళు కూడా అర్పకుండా వల్లే వేయడంలో జగన్మోహన్ రెడ్డి పిహెచ్ డి చేసారని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డా. దాసరి శ్యామ్ చంద్ర శేషు అన్నారు. ఈరోజు అబద్ధాలను వల్లే వేస్తూ జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంపై ఆయన మీడియాకు లేఖను విడుదల చేశారు. గూగుల్ డేటా సెంటర్ వల్ల రాష్ట్రానికి ఎలాంటి ఉపయోగం లేదని అత్యధిక రాయితీలు ఇచ్చారని వైసిపి నేతలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడి వాళ్ళ మీడియాలో విపరీతమైన కథనాలు వేసి,వైసిపి సోషల్ మీడియాలో లేనిపోని అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. హైదరాబాద్ బ్రాండ్ చంద్రబాబు అని ప్రపంచమే చెబుతోంది అని,దానిని క్రెడిట్ తీసుకోవడానికి వైఎస్ కుటుంబం ఎంత ప్రయత్నించినా ఫలితం రాదని అన్నారు. ఓ.ఆర్ఆర్, శంషాబాద్ ఎయిర్పోర్టు, ఇక్కడ భోగాపురం ఎయిర్పోర్టు ఎవరి వల్ల అనేది అందరికి తెలుసు అని చేయని పనుల కోసం క్రెడిట్ కోరుకోవడం జగన్మోహన్ రెడ్డి అత్యాశ, అమాయకత్వాన్ని నిదర్శనం అని అన్నారు. చంద్రబాబు అనే బ్రాండ్ వల్లే ఈ రాష్ట్రానికి కేవలం 15 నెలల్లో 10 లక్షల కోట్ల పెట్టుబడులు క్యూ కట్టాయని నిన్న శోభా గ్రూప్ వారు 100 కోట్ల రూపాయలు విరాళం ఇచ్చారని ఇవన్నీ కళ్ళు తెరచి చూడాలని ఆయన అన్నారు. మీ పాలన కాలంలో నకిలీ మద్యం వల్ల ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో 27 మంది ప్రాణాలు బలైపోయాయి అని, వారికి కనీసం ఆరోజు సంఘీభావం కూడా తెలపలేదని దాసరి శేషు గుర్తు చేశారు. నకిలీ మద్యం కోసం కనీసం పర్మిషన్లు లేని ఎల్ జి పాలిమర్స్ పరిశ్రమను పనిచేపించి విశాఖలో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడిన వ్యక్తి జగన్ అని అన్నారు. ఉద్యోగుల మీద ఏదో ప్రేమ ఉన్నట్లు మాట్లాడిన జగన్ చరిత్ర ఎప్పుడు లేని విధంగా ఐఆర్ కంటే జీతం పిటిమెంట్ తక్కువ ఇచ్చి జీతాల్లో కోత పెట్టిన ఘనుడు జగన్ అని కనీసం 10వ తేదీ వచ్చిన జీతాలు కూడా ఇవ్వని వ్యక్తి 6 డీఏ లు పెండింగ్ పెట్టిన వ్యక్తి జగన్ ని నేడు వారి కోసం మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు.

# రెబల్ స్టార్ ప్రభాస్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో ఉచితం మెగా వైద్య శిబిరం



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లో గుండె సంబంధించిన వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తూ గుండె సంబంధిత రోగులకు తగు వైద్య సలహాలు అందిస్తూ వైద్యం చేస్తున్న ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ వేణును డిఎస్పి రవిచంద్ర అభినందించారు.

మండలంలోని పంగిడిగూడెంలో గురువారం యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ జన్మదిన వేడుకల సందర్భంగా ప్రభాస్ ఫ్యాన్స్ వారు వేగవరం వేణు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ను ఏర్పాటు చేశారు. ఈ శిబిరంను డిఎస్పి రవిచంద్ర ప్రారంభిస్తూ హార్ట్ స్పెషలిస్ట్ డాక్టర్ వేణు గుండె వ్యాధుల రోగులను ముందుగా గుర్తించటంలో ఏర్పాటు చేస్తున్న వైద్య శిబిరాలను ప్రజల వినియోగించుకొని ఆరోగ్యవంతులు కావాలని సూచించారు. డాక్టర్ వేణు మాట్లాడుతూ ఈ ఉచిత వైద్య శిబిరంలో షుగర్,బిపి,గుండె వ్యాధి సమస్యలను గుర్తించి రోగులకు ఉచితంగా వైద్య సహాయం అందిస్తున్నామని తెలిపారు. వేణు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో మరిన్ని వైద్య శిబిరాలను గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తామని తెలిపారు. వైద్య శిబిరంను ఏర్పాటు చేసిన రెబల్ స్టార్ ప్రభాస్ ఫ్యాన్స్ వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభాస్ ఫ్యాన్స్ అధ్యక్షులు గంజి వినోద్, సర్పంచ్ కోట వెంకటేశ్వరరావు, నిర్వాహకులు,పలువురు పెద్దలు పాల్గొన్నారు.

# మత్స్యకారులను రప్పించాలని ముఖ్యమంత్రికి లేఖ

– మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు



**నరసాపురం, మేజర్ న్యూస్ :** విజయనగరం జిల్లా కొండ్రరాజు పాలానికి చెందిన మత్స్యకారులు వేటకు వెళ్లి బంగ్లాదేశ్ కోస్ట్ గార్డ్ అధికారుల ఆధీనంలో ఉన్నారు. వీరిని త్వరితగతిన కుటుంబాల దగ్గరకు చేర్చాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి నారా లోకేష్ లకు రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు లేఖ రాశారు. మరుపల్లి చిన్న అప్పన్న మరుపల్లి రమేష్,సూరాడా అప్పలకొండ, మరుపల్లి ప్రవీణ్, సురపతి రాము, తిప్పలవలసకు చెందిన నక్క రాము,వాసుపల్లి సీతయ్య ఎనిమిది మంది మత్స్యకారులను బంగ్లాదేశ్ కోస్టల్ గార్డ్ అదుపులో తీసుకోవడం చాలా బాధాకరమైన విషయమని ఆయన అన్నారు. సముద్ర వేటలో సరిహద్దులను గుర్తించలేక బంగ్లాదేశ్ ఆధీనంలోకి వారి వెళ్లారని పెద్దిరాజు అన్నారు. గురువారం నర్సాపురంలో ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మత్స్యకార కుటుంబాలు ఆందోళన చెందుద్దని పై అధికారులతో ప్రభుత్వం మాట్లాడి వారిని విడిపించే ప్రయత్నం చేస్తారని . నెల్లిమర్లనియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బంగారు రాజు తో మాట్లాడమని ఎనిమిది మంది కుటుంబ సభ్యులను పోర్ట్.దగ్గరకు తీసుకొచ్చి కుటుంబీకులతో మాట్లాడుతున్నరన్నారు. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, అచ్చం నాయుడు,నియోజకవర్గ ఎమ్మెల్యే లోకం మాధవి, అందరూ ఈ విషయాన్ని పరివేక్షిస్తున్నారని పెద్దిరాజు తెలిపారు. వేటకు వెళ్లిన మత్స్యకారులు సరిహద్దును గుర్తించే పరికరాలు లేక చాలా ఇబ్బంది పడుతున్నారని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,పవన్ కళ్యాణ్,లోకేష్తో చర్చించి ఈ సమస్యకు పరిష్కారం దిశగా ఆలోచిస్తామని ముందు జాగ్రత్త పరికరాలను అందించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన అన్నారు. అంతేకాక మత్స్యకారుల ఆర్థిక స్థితిగతులు మార్చే విధంగా కూటమి ప్రభుత్వం ఆలోచన చేస్తుందని మత్స్యకారులకు అన్ని రకాల గా ఆదుకుంటామని, మత్స్యకార కుటుంబాలు ధైర్యంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ మత్స్యకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు ఆ ప్రకటనలో తెలిపారు.

# వాహనాల వేలంలో ఆదాయం రూ.1,78 లక్షలు

**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** జంగారెడ్డిగూడెంలోని రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వాహనాల వేలంలో రూ. 1,78,400లు ఆదాయం వచ్చిందని ఇన్చార్జి ఆర్టీవో ఎస్ఎస్ రంగనాయకులు తెలిపారు. 13 వాహనాలను స్క్రాప్ నిమిత్తం వేలం వేశామన్నారు. సరైన ధర రాకపోవడంతో మూడు వాహనాలకు వేలం ప్రక్రియ నిలిపివేశామని తెలిపారు. స్థానిక ఆర్టీసీ బస్ డిపో వద్ద బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కెడివి రవి గోపాల్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బి.జ్యోతి, రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి మానవత ఆర్థిక సహాయం



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** జంగారెడ్డిగూడెం మానవత అధ్యక్షులు అల్లూరి రామకృష్ణ ఆధ్వర్యంలో గురువారం స్థానిక బై పాస్ రోడ్డులో ముత్యాలమ్మ గుడి వద్ద నివసిస్తున్న కొండేపూడి నాగమణి అకాల మరణం చెందడంతో,ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న ఆమె కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మానవత అధ్యక్షులు అల్లూరి రామకృష్ణ,సెక్రటరీ టి.మధు కుమార్,సెంట్రల్ కమిటీ కన్వీనర్ త్రిపుర రమేష్,సభ్యులు తన్నీరు రామకృష్ణ,అయ్యన్న,దాసరోజు స్వాతి,పోల్నాటి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ షాపులకు వేలంపాట



**నర్సాపురం, మేజర్ న్యూస్ :** పురపాలక సంఘం పరిధిలోగల వివిధ షాపింగ్ కాంప్లెక్స్ నందు ఖాళీగా ఉన్న 39 షాపు రూములకు నెల వారి లీజు ఇచ్చుటకు గురువారం బహిరంగవేలంపాట నిర్వహించారు. వీటిలో 7 షాపులను పాడి ఉన్నారు. మిగిలిన 32 షాపులకు ది.05.11.2025 తేదీన వేలం నిర్వహిస్తామని మున్సిపల్ ఎం అంజయ్య తెలిపారు.

స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో కమిషనర్తో పాటు మేనేజర్ గుణ్ణం మురళీధర్ రావు, విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

# ప్రభాకర సత్యనారాయణకు ఉత్తమ అధ్యాపకులుగా గుర్తింపు



**పెనుమంట్ర,మేజర్ న్యూస్ :** మండలంలోని మార్టేరు దినకర్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ గా సేవలు అందిస్తున్న జె.ప్రభాకర సత్యనారాయణ ఉత్తమ అధ్యాపకులుగా గుర్తించి ఏపీజేఏంఏ ఆంధ్రప్రదేశ్ జూనియర్ కాలేజ్ మేనేజ్మెంట్ అసోసియేషన్ తణుకు వేదికగా తణుకు ఎమ్మెల్యే ఆరుమిల్లి రాధాకృష్ణ చే బెస్ట్ లెక్చరర్ ఆఫ్ ది ఇంటర్ అనే అవార్డుతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక దినకర కళాశాల మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో కళాశాల అధ్యాపకుల సమాసంలో జె.ప్రభాకర సత్యనారాయణను ఘనంగా అభినందన సత్కారం చేశారు.

ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల కరస్పాండెంట్ పులిగడ్డ శ్రీనివాస్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు,పేరెంట్స్ పాల్గొన్నారు.

# మహిళల అభివృద్దే కూటమి ప్రభుత్వ ధ్యేయం






## – డ్వాక్రా సంఘాల సమైక్య సమావేశంలో ఎమ్మెల్యే మద్దిపాటి

**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్ :** మహిళల అభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు అన్నారు.స్థానిక బంగారు తల్లి కళ్యాణ మండపంలో బుధవారం ఉదయం డ్వాక్రా సంఘాల మహిళలు ఏర్పాటు చేసిన మండల సమైక్య సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైనియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ డ్వాక్రా సంఘాలు పెట్టి పురుషుల కంటే ఎక్కువ హోదాలో మహిళలను నిలబెట్టిన ఘనతఒక్క రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకే దక్కుతుందని ఆయన అన్నారు. డ్వాక్రాసంఘాల ద్వారా మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలని తద్వారా కుటుంబాలను ఉన్నత స్థితిలో నిలపడానికి మహిళా శక్తి ఎంతో అవసరమని ఆయన అన్నారు.ఈసందర్భంగా డ్వాక్రా సంఘాలకు చెక్కులు పంపిణీ చేశారు.జీఎస్టీ తగ్గింపు సందర్భంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు మహిళలు పాలాభిషేకం చేశారు.మీకెప్పుడు ఏ అవసరం వచ్చినా మీకు అన్నగా అండగా ఉంటానని ఎమ్మెల్యే మద్దిపాటి మహిళలకు భరోసా ఇచ్చారు.సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్, ర్యాలీ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమ్మకార్పొరేషన్ డైరెక్టర్, లంకా సత్యనారాయణ,గ్రామ సర్పంచ్ కుంటం స్వర్ణలత,మాజీ జడ్పీటీసీ సభ్యులు మొగతడకల లక్ష్మీ రమణి,సీనియర్ నాయకులు దేవరపల్లి వీరస్వామి చౌదరి, ఏపూరి దాలయ్య,జడ్పీటీసీ శ్యామ్యులు,తుంపాటి సత్యనారాయణ, సొసైటీ చైర్మన్‌లు అడ్డంకి రామచంద్ర శేఖర్,రేగంటి రాంబాబు ,మండల జనసేన పార్టీ అధ్యక్షులు దాకారపు నరసింహ మూర్తి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్,మండల పార్టీ ఉపాధ్యక్షులు గురజాల చంద్రబాబు, మండల బిటిడిపి అధ్యక్షులు ఏపూరి కిషోర్, గ్రామ పార్టీ అధ్యక్షులు పాకనాటి శేషుబాబు, అరవింద్ అమ్మ, మండల వెలుగు సిసి లు,మండలంలోని వివోఏలు వివిధ గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు,స్థానిక కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ ఫిర్యాదులను నిర్ణీత గడువులోపుగా పరిష్కరించాలి

**భీమవరం,మేజర్‌న్యూస్:** కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పిజిఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంపై వివిధ శాఖల జిల్లా అధికారంతో గురువారం గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏప్రిల్ 2025నుండి 10,884 పిజిఆర్ఎస్ విజ్ఞాపనలను పరిష్కరించడం జరిగిందన్నారు. పిజిఆర్ఎస్ ఫిర్యాదులను సక్రమంగా పరిష్కరించినది, లేనిది లోపాలను గుర్తించడానికి నియమించిన థ్రీ ఆడిట్ కమిటీ సభ్యులు 8,515 విజ్ఞాపనలకు సంబంధించి థ్రీ ఆడిట్ కమిటీ తనిఖీ నిర్వహించగా 6,429 కేసులు పరిష్కారం సక్రమంగా ఉందని 76శాతం మంది ఫిర్యాదుదారులు సంతృప్తిని వ్యక్తం చేయడం జరిగిందన్నారు.



2,185 ఫిర్యాదులకు సంబంధించి వివిధ కారణాలను తెలుపుతూ సక్రమంగా పరిష్కరించలేదని ఫిర్యాదారుల అభిప్రాయాన్ని థ్రీ ఆడిట్ కమిటీకి వెలిబుచ్చడం జరిగింది. వీటిలో ప్రధానంగా సరైన ఎండార్స్మెంట్ ఇవ్వలేదని, ఫోటో సరిగ్గా కనిపించడం లేదని,క్రింది స్థాయి అధికారులకు అప్పగించడం ద్వారా సరిగ్గా పరిష్కారం కాలేదని, సంబంధిత అధికారులు ఫిర్యాదుదారులతో స్వయంగా మాట్లాడలేదని, తదితర అంశాలపై ఫిర్యాదారులు థ్రీ ఆడిట్ కమిటీ తనిఖీల్లో అభ్యంతరాలను వ్యక్తం చేయడం జరిగిందన్నారు.నిర్ణీత గడువులోపుగా ఫిర్యాదులను నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. గూగుల్ మీట్‌లో పిజిఆర్ఎస్ నోడల్ అధికారి వై.దోసిరెడ్డి,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వీరవాసరం సొసైటీ సభ్యుల ప్రమాణ స్వీకారం



## – నూతన కమిటీ రైతులకు అందుబాటులో ఉండాలి : ఎమ్మెల్యే అంజిబాబు

**భీమవరం/ వీరవాసరం,మేజర్ న్యూస్ :** వీరవాసరం వ్యవసాయ పరపతి సొసైటీ సంఘం చైర్మన్ వీరవల్లి శ్రీనివాసరావు, డైరెక్టర్లుగా బందారు మణికంఠ బ్రహ్మానందం,దూసనపూడి శ్రీనివాస్ గురువారం త్రీ సభ్య కమిటీ) ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) వారిచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ ఇటీవల కాలంలో పీఏసీఎస్‌లు రైతులకు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలుస్తున్నాయని, గ్రామీణ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి రైతులకు అందుబాటులో ఉండాలన్నారు. సొసైటీ సంఘం అభివృద్ధికి నూతన కార్యవర్గ సభ్యులు కృషి చేయాలన్నారు. రాజ్యసభ మాజీ సభ్యురాలు, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి, అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, జనసేన, టిడిపి జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు, మంతెన రామరాజు,మహిళా సాధికారత చైర్మన్ పీతల సుజాత మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిని వారికి గుర్తింపు ఉంటుందని, రైతులకు కావాల్సిన రుణాలు మంజూరు చేయాలని, తక్కువ వడ్డీరేటుతో రుణాలు ఇచ్చి రైతులను ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కృష్ణ బలిజ పూసల కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు, భీమవరం మార్కెట్ కమిటీ చైర్మన్ కలిదిండి సుజాత రామచంద్రరాజు, వైస్ చైర్మన్ బండి రమేష్, ఎంపిపి, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, గ్రామస్తులు, కూటమి నాయకులు కార్యకర్తలు, అభిమానులు వీర మహిళలు, తెలుగు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జాబ్ మేళా సద్వినియోగం చేసుకోండి

### : ఎమ్మెల్యే బాలరాజు



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలోనిర్వహించబడుతున్న జాబ్ మేళాను నియోజకవర్గంలోని ఏడు మండలాల నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని శాసన సభ్యులు చిర్రి బాలరాజు పిలుపు నిచ్చారు. శుక్రవారం కొయ్యల గూడెం ప్రకాశం డిగ్రీ కళాశాలలో జరగబోయే మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పేర్కొన్నారు. ఈ జాబ్ మేళాలో 10వ తరగతి, ఇంటర్మీడియట్, ఐటిఐ,డిప్లమా,డిగ్రీ,డి.ఫార్మసీ,బి.ఫార్మసీ,ఎం.ఫార్మసీ విద్యార్హతలు గల అభ్యర్థులు అర్హులని తెలిపారు.ఆసక్తిగల అభ్యర్థులు మెగా జాబ్ మేళాను తప్పక సద్వినియోగం చేసుకోవాలని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు నిరుద్యోగ యువతను కోరారు.

## అభిమానులు చేసే సేవా కార్యక్రమాలే హీరోలకు వరాలు

### – విప్ బొలిశెట్టి శ్రీనివాస్




**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ :** బడుగు బలహీన వర్గాల ప్రజలకు కథానాయకుని అభిమానులు చేసే సేవా కార్యక్రమాలే ఆ అభిమానులు ప్రేమించే హీరోల పాలిట ఆరోగ్య వరాలుగా మారి నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో అభిమానులకు కనుల విందు చేస్తాయని రాష్ట్ర విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. గురువారం శ్రీ శ్రీ కాన్ ఫ్లెక్స్ సినిమాస్ థియేటర్‌లో సినీ హీరో ప్రభాస్ పుట్టినరోజు వేడుకలు దినేష్ యాదవ్ అధ్యక్షతన ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని కేకు కట్ చేసి ప్రభాస్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ హీరో ప్రభాస్ సేవ దృక్పథంతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారని అదే కోవలో వారి అభిమానులు సైతం పేద ప్రజల కొరకు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని వారికి తన సహాయం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన తెలిపారు. నేడు ఆయన పుట్టినరోజు సందర్భంగా రోడ్డు ప్రమాదంలో మరణించిన అశోక్ కుటుంబానికి రూ 50 వేలు ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమని ఆయన కొనియాడారు.బొలిశెట్టి రాజేష్ మాట్లాడుతూ డార్లింగ్ ప్రభాస్ సినీ పరిశ్రమలో మంచి మనసున్న వ్యక్తిగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో ,తోట రాజా, పుల్లా బాబి, ప్రభాస్ అభిమానులు పాల్గొన్నారు.

## తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న పెంకుటిల్లు



**కొయ్యలగూడెం రూరల్,మేజర్ న్యూస్:** అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన్న పెంకుటిల్లు తుఫాను కారణంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కొయ్యలగూడెం మండలం కన్నాయిగూడెం గ్రామానికి చెందిన కోడె రాంబాబు తల్లి పాపమ్మ ఇరువురు కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. గురువారం తుఫాను కారణంతో పెంకుటిల్లు ఈదురు గాలికి పెంకులు మొత్తం నేలకొరిగిపోయి రాంబాబుకు గాయాలు అయ్యాయి. స్థానికులు సహాయంతో ప్రాథమిక చికిత్స కొనసాగిందని బాధితుడు తెలియజేశాడు దెబ్బతిన్న పెంకుటిల్లు బాగు చేయుటకు సుమారు 1లక్ష రూపాయల వరకు ఖర్చు అవుతుందని, ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందించాలని కోడె పాపమ్మ ఆవేదన వ్యక్తం చేసింది. స్వచ్ఛంద సేవ సంస్థలు, మానవతావాదులు ముందుకు వచ్చి బాధితునికి ఆర్థిక సహాయాన్ని అందించాలని పలువురు కోరుతున్నారు.

# స్మశాన వాటిక అభివృద్ధికి రూ.5లక్షలు విరాళం అందించిన కోడూరి కుటుంబం



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్** : పెంటపాడు మండలం జట్లపాలెం గ్రామంలో స్మశానవాటిక అభివృద్ధికిముందుకొచ్చినకోడూరి కుటుంబం. కీ.శే.కోడూరి సత్యనారాయణ జ్ఞాపకార్థం వారి మనవడు కోడూరి రోహన్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పిలుపునిచ్చిన పి4 లో భాగంగా జట్లపాలెం గ్రామ స్మశాన వాటిక అభివృద్ధికి ఐదు లక్షల రూపాయల విరాళాన్ని పార్టీ కార్యాలయం లో ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్‌కు అందజేశారు. పార్లమెంట్ సభ్యులు శ్రీనివాస్ వర్మ వారి ఎంపీ నిధుల నుండి పది లక్షల రూపాయలు అందించనునప్పటికిన్నీ స్మశానవాటిక అభివృద్ధికి మరింత వ్యయం అవుతున్న క్రమంలో కోడూరి సత్యనారాయణ కుటుంబసభ్యులు ముందుకురావడం అభినందనీయమని, వారిని జట్లపాలెం 'శ్రీమంతులు'గా ఎమ్మెల్యే అభినందించారు. డబ్బు ఉన్న ప్రతి ఒక్కడు దానం చేయరని దానం చేసే వారే నిజమైన శ్రీమంతులని కొనియాడారు. స్మశాన వాటికలో ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటు అయ్యే రీతిగా పార్కునుకూడా తీర్చిదిద్దాలని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో దాతలు కోడూరి సుబ్బారావు,వారి కుమారుడు రోహన్, కోడూరి కాశీ,నలమాటి సూర్య ప్రకాష్, కట్టుబోయిన కృష్ణ ప్రసాద్, సర్పంచ్ మణిరాజు, మైలవరపుపెదబాబు,కూచిపూడిఅనిల్ కుమార్, పాశంరమణ,వల్లేపల్లిగోపాలకృష్ణ,కుదుళ్ల శ్రీను,పరమా నందచౌదరి, కుదుళ్ళ చంద్రశేఖర్,కాంట్రాక్టర్ శివ,మైలవరపు వాసుకుమార్,ఆకు తీగపడు సర్పంచ్ దాసం వెంకటేశ్వర్లు, కోడూరిసుధీర్ కుమార్,కుదుళ్ళ ప్రసాద్, పెనుబోతుల బాలాజీ,ఆరపరెడ్డి జగ్గారావు, కోడూరు విజయకుమార్, వల్లేపల్లి మనోహర్, కోరశిక కుమార్, మునేశ్వరరావు, జట్లపాలెం గ్రామం పెద్దలు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## రూ.4 కోట్లతో మార్టేరు - ఆచంట ప్రధాన రహదారి అభివృద్ధి : పితాని



**ఆచంట,మేజర్ న్యూస్** : ఆచంటలో అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా కొనసాగుతున్నాయని, మార్టేరు నుండి ఆచంట ప్రధానరహదారి(ఆర్ అండ్ బి)ను రూ.4కోట్లతో అభివృద్ధి చేస్తున్నట్లు మాజీ మంత్రి, ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తెలిపారు తెలిపారు. బైపాస్ రోడ్డు, డ్రైనేజ్ వ్యవస్థ మెరుగుదలకు చర్యలు తీసుకున్నామని,అన్న కాంటీన్ త్వరలో ప్రారంభమవుతుందని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రికి తాగునీటి పైపులైన్లు, గైనకాలజీ విభాగానికి డాక్టర్ నియామకం చేపట్టినట్లు వివరించారు. ఇళ్లు కట్టుకోవాలనుకునే వారికి రూ.2 లక్షల సహాయం అందిస్తామని, పవన్ కళ్యాణ్ సూచనల మేరకు ఆచంట నియోజకవర్గ రోడ్ల అభివృద్ధికి రూ.15 కోట్ల ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు.ఆచంట ముత్యలగుడిమ్మ ఆలయ నిర్మాణానికి రూ.2.5 కోట్లతో నిర్మాణం చేయనున్నామని, గ్రామాల్లో లోవోల్టేజ్ సమస్యలు పరిష్కరించేందుకు ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించామని చెప్పారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,మండల స్థాయి అధికారులు, అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పి.ఎం ఆవాస్ యోజన పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి



**భీమవరం,మేజర్ న్యూస్:** కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పిఎం ఆవాస్ యోజన గ్రామీణ్ పథకం అమలుపై గృహ నిర్మాణ శాఖ అధికారులతో గురువారం సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పి.ఎం ఆవాస యోజన గ్రామీణ్ కింద అర్హులైన లబ్ధిదారులకు గృహ నిర్మాణాలను చేపట్టేందుకు జిల్లాలోని 319 రెవిన్యూ గ్రామాల్లో ఈ నెల 22 నుండి సచివాలయ సిబ్బందితో సర్వే ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ సర్వే నవంబర్ 5వ తేదీ లోపు పూర్తి చేయాల్సి ఉందని తెలిపారు.ఆధార్ కార్డు, బ్యాంక్ ఎకౌంటు,రెవెన్యూ అధికారులు జారీ చేసిన స్థలం పట్టా జిరాక్స్ కాపీలను సిద్ధంగా ఉంచుకోవాల ని,అర్హులుగా ఉండి సొంత స్థలం కలిగిన వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని గృహంలేని పేదలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి జి.పిచ్చయ్య,డి.ఇలు, పాల్గొన్నారు.

# చిన అమిరంలో స్వచ్ఛభారత్





### – విద్యార్థులతో కలిసి చీపురు పట్టిన ఎమ్మెల్యే అంజిబాబు

**భీమవరం,మేజర్‌న్యూస్** : స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొనాలని,మహాత్మాగాంధీ కలలుకన్న పరిశుభ్ర భారతావనిని సాధించు కుందామని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు)అన్నారు.భీమవరం మండలం చిన అమిరం గ్రామంలో గురువారం విశ్వకవి స్కూల్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే అంజిబాబు విద్యార్థులతో కలిసి చీపురు పట్టి గ్రామాన్ని శుభ్రం చేశారు. గ్రామంలోని రోడ్డుకు ఇరువైపులా మొక్కలను నాటారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ ఆరోగ్యమే మహా భాగ్యమని, పర్యావరణాన్ని కాపాడుకోవడానికి పచ్చని వాతావరణం కోసం రోడ్లకు ఇరువైపులా మొక్కలను నాటాలన్నారు. 2014 ప్రధాని మోడీ స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని ప్రారంభించారని, స్వచ్ఛభారత్‌లో భాగంగా చుట్టుపక్కల ఉన్న పరిసరాల పరిశుభ్రత కోసం శ్రమదానం చేయాలని ఎమ్మెల్యే అంజిబాబు కోరారు. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలనే కూటమి ప్రభుత్వం లక్ష్యమన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేసి గుడ్డ సంచులను పంపిణి చేశారు. విశ్వకవి స్కూల్ డైరెక్టర్ పొట్లూరి రఘుబాబు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ బుద్ధరాజు శ్రీనివాస రాజు, చెరుకువాడ రంగసాయి, కోమటి రవికుమార్, మాజీ కౌన్సిలర్ విజ్జురోతి రాఘవులు, కోళ్ల సీతారామ్, భూపతిరాజు బుజ్జిరాజు, కొత్వల మహేష్,ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## డాక్టర్ సందీప్ హాస్పిటల్ ప్రారంభం





**ఏలూరు, మేజర్‌న్యూస్:** స్థానిక ఆర్ఆర్ పేట వెంకటేశ్వర స్వామి దేవస్థానం రోడ్ లో నూతనంగా ఏర్పాటుచేసిన డాక్టర్ బి సందీప్ హాస్పిటల్ జనరల్ అండ్ లాప్రోస్కోపిక్ (లేజర్ సెంటర్) ను శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య, నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు ప్రారంభించారు. హాస్పిటల్ అధినేత డాక్టర్ బి సందీప్,సుష్మదంపతులు హాస్పిటల్ ప్రారంభోత్సవానికి వచ్చిన అతిథులకు సాదరంగా ఆహ్వానం పలికారు. నగరంలోని ప్రముఖ డాక్టర్లు, వ్యాపారవేత్తలు. ప్రారంభోత్సవానికి ఇచ్చేశారు. ఈ ప్రారంభోత్సవంలో ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ మేనేజర్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, డాక్టర్ శానం విజయ మోహన్ రావు,బార్అసోసియేషన్ అధ్యక్షులుకోనే సీతారామా రావు, 37వ డివిజన్ కార్పొరేటర్ పృద్వి శారద సోము, మన్నా చర్చి బిషప్,ఎం.ఎలీషారాజు,పాస్టర్ఎం.జ్యోతిరాజు పాల్గొన్నారు.

## పోలీసుల వారోత్సవాలలో భాగంగా విద్యార్థులకు అవగాహన



**నూజివీడు, మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ నూజివీడు డీఎస్పీ కె.వి.వి.ఎన్.వి. ప్రసాద్ ఆదేశాలపై పోలీస్ అమర వీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకుని నూజివీడు టౌన్‌లోని పాఠశాలల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. టౌన్ ఇన్‌స్పెక్టర్ సత్య శ్రీనివాస్,ఎస్ఐ నాగేశ్వర రావు, ఇతర పోలీస్ సిబ్బందితో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు పోలీస్ అధికారులు, పోలీస్ వ్యవస్థ ప్రాముఖ్యత,అమర వీరుల త్యాగాలను వివరించారు. ప్రాణ త్యాగం విలువ పోలీసులు తమ ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వహించడం వలనే ప్రజలు శాంతి భద్రతలతో ప్రశాంతంగా జీవించగలుగు తున్నారు. అమర వీరుల త్యాగం,విలువను విద్యార్థులు గుర్తించాలని తెలిపారు.విద్యార్థులు పోలీసు అమర వీరుల సేవలను స్మరించుకోవడంతో పాటు, వారికి గౌరవం ఇవ్వడం ద్వారా విద్యార్థులలో దేశభక్తి,నిబద్ధత పట్ల అవగాహన పెరుగుతుందని అన్నారు.

## ట్రస్ట్ బోర్డు చైర్మన్ గణేశ్వరరావుకు హైదరాబాద్‌లో సత్కారం



**హైదరాబాద్, మేజర్ న్యూస్:** మండలంలోని కొప్పర్రు గ్రామంలోగల శ్రీ సీతారామ స్వామి వారి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ గా పోలిశెట్టి గణేశ్వరరావు ఇటీవల ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ పంజాగుట్ట స్వర్ణ భూమి ఇన్ఫ్రా ల్యాండ్ డెవలపర్స్ అండ్ బిల్డర్స్ మేనేజింగ్ పార్ట్నర్ పోలిశెట్టి రామప్ప ఆధ్వర్యంలో గురువారం గణేశ్వరరావు ఘనంగా సత్కరించారు.

భక్తిశ్రద్ధలతో దేవాలయాన్ని మరింత అభివృద్ధి కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. కార్తీక మాసం సందర్భంగా ఇటువంటి కార్యక్రమం జరపటం శుభ పరిణామమని పోలిశెట్టి సోదరులు. చందర్రావు, బాలు,నరసింహారావు, వెంకట్, సత్యనారాయణ ,పూర్ణ సుబ్బారావు, స్వామి తేజ,సురేష్ తదితరులు అన్నారు.హైదరాబాద్ పోలిశెట్టి ఆర్గనైజింగ్ కమిటీలో ముఖ్య భూమిక పోషిస్తున్న రామప్ప కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది.

# బాలుర వసతి గృహంలో ఉచిత వైద్య శిబిరం





**పెదవేగి,మేజర్‌న్యూస్ :** సెయింట్ జోసెఫ్ దంత వైద్య కళాశాల ఆధ్వర్యంలో గురువారం శనివారపుపేటలో ఉన్న ప్రభుత్వ బాలుర వసతి గృహములో ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో దంతాలను ఎలా పరిశుభ్రం చేసుకోవాలో డెమో ప్రదర్శన ద్వారా విద్యార్థులకు వివరించి దంత సంరక్షణ చర్యల గురించి అవగాహన కల్పించారు. దంతాలు పరిశుభ్రంగా ఉంచుకోకపోతే జరిగే నష్టాలను వివరించారు. కనీసం 6నెలలకు ఒకసారి అయినా దంత పరిక్షలు చేయించుకోవలసిందిగా సూచించారు. పొగ త్రాగడం వలన జరిగే నష్టాలను వివరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాలురులందరికీ మొబైల్ దంతవైద్య వాహనములో వైద్యం వారి వసతి గ్రుహమునందు అందించడం జరిగినది. ఈవైద్య శిబిరం నిర్వహించడానికి సెయింట్. జోసెఫ్ యాజమాన్యం రెవ. ఫాదర్. సి. మోజెస్ సెక్రటరీ, కరస్పాండెంట్, రెవ, ఫాదర్ ఫెలిక్స్ ఎడ్మినిస్ట్రేటర్ , డా. ఎన్. స్లీవ రాజు ప్రిన్సిపల్ ఎంతగానో ప్రోత్సాహించి వారిని అభినందించారు. ప్రభుత్వ బాలుర వసతి గ్రహము యొక్క సూపర్టెంట్ శ్రీ వల్లి ఆద్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజా దంత వైద్య విభాగ హెచ్.ఓ.డి డా. ఎమ్. పావన సంధ్య, డా. టి.ప్రశాంత్ స్టాఫ్, డా. జి.ఉదయ లక్ష్మి స్టాఫ్ ప్రజాదంత వైద్య విభాగ హౌస్ సర్జన్లు తదితరులు పాల్గొన్నారు.

# రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పంట నష్టం

## : రోడ్లు జలమయం





**పెనుమంట్ర, మేజర్‌న్యూస్** : రెండు రోజులుగా వదలకుండాకురుస్తున్న వర్షాలకు మండలంలోని పలు గ్రామాల్లోని వరి పైరు చేలో ఒరిగి పోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా భట్ల మగటూరు, ఆలమూరు, మల్లేశ్వరం, జుత్తిగ, ఎస్పై పర్రు, పెనుమంట్ర, పొలమూరు, మాముడూరు తదితర ప్రాంతాల్లో అక్కడక్కడా వరి పైరు చేలో ఒరిగి పోయి పడున్నాయని వారు అన్నారు.కాగా మండలం లో రెండు రోజులు కురిసిన వర్షానికి మార్టేరు నుండి తాడేపల్లిగూడెం రాష్ట్ర రహదారిలో పలు చోట్ల గోతులు పడ్డాయి. మండలం పరిధిలో గతంలో రిపేర్లు జరిగిన ఈ రోడ్డులో తిరిగి అక్కడే గోతులు పడి అద్వాన్నంగా మారిందని ప్రయాణీకులు వాపోయారు ఇదే పరిస్థితి బ్రాహ్మణ చెర్వు నుండి పొలమూరు రోడ్డులో కనిపిస్తున్నది. వెలగల వారి పాలెం రోడ్డు దారుణంగా ఉంది. ఓడూరు గ్రామంలో ఎస్‌సి ఏరియా లో రోడ్లు చెరువులుగా మారాయి అంగన్వాడి స్కూల్ ప్రాంగణం వర్షపు నీటితో నిండి కుండల మారింది అని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు.

# ఆటోమొబైల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**- అర్హులైన వృత్తిదారులకు ఆటోనగర్‌లో స్థలాలు కేటాయించాలి**

**- యూనియన్ అధ్యక్షులు ఉప్పులూరి హేమ శంకర్,అరుణతార నాగేశ్వరరావు**




**ఏలూరు,మేజర్‌న్యూస్:** ది ఏలూరు కార్ వర్కర్స్ వెల్ఫేర్ యూనియన్ సర్వసభ్య సమావేశం పోస్టల్ కాలనీలోని యూనియన్ కార్యాలయం నందు ఉప్పులూరి హేమ శంకర్, మహబూబ్ షరీఫ్ అధ్యక్షతన జరిగింది. ఈసమావేశంలో హేమ శంకర్ మాట్లాడుతూ ఏలూరు నగరంలో దశాబ్దాల తరబడి ఆటో నగర్‌లో స్థలాలు ఇవ్వక రోడ్ల పక్కన సొంతంగా మెకానిక్ షెడ్లను అద్దెస్థలాలలో నిర్వహించుకుంటూ ఆటోమొబైల్ వృత్తిదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2014లో ప్రభుత్వం అశ్రం హాస్పిటల్ వద్ద రైతుల నుంచి భూములు సమీకరించి ఏలూరు నగరానికి ఆటోనగర్ కేటాయించగా అప్పటి అధ్యక్షులు మాగంటి నాగభూషణం అనేక అవకతవకలకు పాల్పడి అర్హులైన వారికి స్థలాలు కేటాయించని కారణంగా అనేకమంది ఆటోమొబైల్ వృత్తిదారులు ఏలూరు నగరంలోనే ఉండిపోయారని తెలిపారు. అవకతవకలపై విచారణ జరిపిన ఏపీఐఐసీ వారు ఆటోనగర్ భూములపై రిజంప్షన్ విధించడంతో అక్కడ షెడ్లు ఏర్పాటు చేసుకున్న వారు కనీస మౌలిక వసతులైన రోడ్లు, డ్రైనేజీ,వీధి దీపాలు వంటి సౌకర్యాలు లేక నేటికీ ఆటోనగర్ అభివృద్ధి జరగక అక్కడి వారి జీవనోపాధి దెబ్బతింటుందని విచారం వ్యక్తం చేశారు. అసోసియేషన్ అధ్యక్షులు అరుణతార నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆటోనగర్ అసోసియేషన్ గత కమిటీ మాగంటి నాగభూషణం చేసిన తప్పిదాలను ప్రశ్నించకపోవడం వలన అనేక అవకతవకలకు పాల్పడ్డారని విమర్శించారు. యూనియన్ కార్యదర్శి బొండాడ హరి నారాయణమూర్తి ,కోశాధికారి కాటూరి శ్రీధర్ తదిరితరులు మట్లాడారు. అనంతరం 11 మందితో యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా ఉప్పులూరి కేశవరావు,ఉపాధ్యక్షులుగా అబ్దుల్ ఆసిఫ్ పాషా, కార్యదర్శిగా బొండాడ హరి నారాయణమూర్తి సహాయ కార్యదర్శిగా బోశెట్టి పవన్ కుమార్ కోశాధికారిగా కలిదిండి వెంకటేశ్వరరావు కమిటీ సభ్యులుగా మోరు అమర్నాథ్, బండారు రమేష్, అబ్దుల్ లుక్మాన్, పొన్న ధర్మరాజు, కువ్వవరపు ప్రియనాద్,మరకాల సందీప్ లను సర్వసభ్య సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకుంది. అనంతరం నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# నరసింహుడుకి ప్రత్యేక పూజలు



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** ద్వారకాతిరుమల చిన్న వెంకన్న ఆలయానికి దత్తత దేవాలయమైన ఐఎస్ జగన్నాధపురంలో సుందరగిరి కొండపై స్వయం వ్యక్తిగా కొలువైన లక్ష్మీ నరసింహ స్వామికి స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకుని ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యోగశాలలో రిత్వికులు వేద మంత్రోచ్ఛనులతో హెూమాలను నిర్వహించారు. 70మందిదంపతులు పాల్గొనిపూజలు నిర్వహించుకుని తీర్థ ప్రసాదాలు సేకరించారు. అనంతరం 200 మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

# మద్దిలో హనుమాన్ మండల దీక్షలు ప్రారంభం



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్:**మండలంలోని గుర్వాయిగూడెంలో శ్రీ మద్ది ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో గురువారం నుండి హనుమ దీక్షలు ప్రారంభమైనట్లు ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వాహణ అధికారిణి ఆర్.విచందన తెలిపారు. హనుమదీక్షలు ప్రాశస్త్యం గురించి అర్చకులు వేదాంతం రంగప్రసాద్ వివరిస్తూ ఈనెల 23,24,25 తేదీలలో మూడు రోజుల్లో భక్తులు హనుమ మండల దీక్షలు స్వీకరించ వచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు కురగంటి రంగారావు తదితరులు పాల్గొన్నారు. పలువురు ఈరోజునహనుమద్ దీక్షలను స్వీకరించారు.

# బాలుర వసతి గృహాన్ని సందర్శించిన జిల్లా న్యాయ సేవాధికారి రత్న ప్రసాద్





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ గురువారం శనివారపేటలోని ప్రభుత్వ బాలుర వసతి గృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెలలో నిర్వహించే తనిఖీలలో భాగంగా ఈరోజు ఈ వసతి గృహాన్ని సందర్శించడం జరిగిందని జావనైల్ హెూమ్‌లో ఉన్న బాలురు కేసుల పురోగతపై చర్చించడం జరిగిందని అన్నారు. వసతి గృహంలోని బాలురకు అందిస్తున్న సౌకర్యాలపై పరిసరాల పరిశుభ్రత,ఆహార పదార్థాల నాణ్యత మొదలైన వివరాలు అడిగి తెలుసుకున్నారు. సెయింట్ జోసెఫ్ డెంటల్ కాలేజీ వారి ఆధ్వర్యంలో బాలురకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారని, బాలలు పరిశుభ్రతను పాటించడం వల్ల అనారోగ్య సమస్యల నుండి రక్షించుకోవచ్చని సూచించారు. ప్రతి బాలలు ప్రత్యేకమైన ప్రతిభ కలిగి ఉంటారని, బాలలలోని ప్రతిభను గుర్తించి ఆయా రంగాల్లో శిక్షణ ఇవ్వడంవల్లవారు ఉత్తమ జీవితాన్ని పొందుతారని సూచించారు . ఈకార్యక్రమంలో సూపరింటెండెంట్ శ్రీవల్లి,ప్యానల్‌న్యాయవాది గంగాభవాని తదితరులు పాల్గొన్నారు.

# తాడేపల్లి ప్యాలెస్‌లోనే కల్తీ మద్యం ఫార్ములా

- కూటమి ప్రతిష్ట దెబ్బతీయడానికే కుట్ర
- జగన్ పాలనలోనే పేదల ప్రాణాలు పోయాయి
- ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ధ్వజం



**తణుకు,మేజర్ న్యూస్ :** గత అయిదేళ్ల లిక్కర్ మాఫియా అంశంలో ప్రజల దృష్టి మళ్లించడానికే జగన్‌మోహన్‌రెడ్డి కుట్రలకు ప్రణాళిక చేశారని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ధ్వజమెత్తారు. కల్తీ మద్యం ఫార్ములా తాడేపల్లి ప్యాలెస్‌లో తయారు చేసి కూటమి ప్రభుత్వం ప్రతిష్టను దెబ్బతీయాలనే ఉద్దేశంతోనే కుట్రపూరితంగా కల్తీ మద్యం ఫార్ములాను తయారు చేశారని ఆరోపించారు. గురువారం ఎమ్మెల్యే రాధాకృష్ణ ఒక ప్రకటన విడుదల చేశారు. చిన్ననాటి స్నేహితులైన జనార్ధనరావు, జోగిరమేష్ నకిలీ మద్యానికి పక్కా ప్రణాళికలు చేశారని విమర్శించారు.గత ప్రభుత్వ హయాంలో మద్యం తయారీ కంపెనీలన్నింటినీ జగన్‌మోహన్‌రెడ్డి తన గుప్పెట్లో పెట్టుకుని జె బ్రాండ్లు మాత్రమే తయారు చేసి దీని ద్వారా 30 వేల మంది ప్రాణాలను తీశారన్నారు.గత అయిదేళ్లలో సరఫరా చేసిన జె బ్రాండ్లులో విషపూరిత పదార్థాలు ఉన్నట్లు చెన్నై,బెంగళూరు,అమెరికా లాబొరేటరీలు స్పష్టం చేశాయన్నారు. టాంజానియా, ఐవరీకోస్ట్, ఘనా, జాంబియా, మొజాంబిక్ దేశాల్లో జగన్‌మోహన్‌రెడ్డి సన్నిహితులు మద్యం వ్యాపారం చేసిన మాట వాస్తవంకాదా?అనిప్రశ్నించారు. జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో జంగారెడ్డిగూడెంలో కల్తీ నాటుసారా తాగి 27 మంది పేదల ప్రాణాలు పోతే కనీసం పోస్టుమార్టం చేయలేదని,విచారణ చేయకుండా కేసును పక్కదోవ పట్టించారని ఆరోపించారు. ఇటీవల ఏలూరులో ఒకరు చనిపోతే కూటమి ప్రభుత్వం పోస్టుమార్టం చేయించి విచారణ చేపట్టిందని గుర్తు చేశారు.ఏలూరు సంఘటనకు సంబంధించిన మద్యాన్ని ఆర్ఎఫ్ఎస్ఎల్ ల్యాబ్ కల్తీ మద్యం కాదని నిర్ధారించిందన్నారు. జగన్ పాలనలో 3 లక్షల బెల్టు షాపులు నడిస్తే కూటమి ప్రభుత్వం బెల్టు షాపులకు చెక్ పెట్టిందన్నారు. మద్యం ఏ స్థాయిలోనూ కల్తీ అయ్యేందుకు ఆస్కారం లేకుండా డిస్టలరీలు, డిపోలు, మద్యం షాపులు, బార్లలో ఆకస్మిక తనిఖీలు చేసి శాంపిళ్లను సైతం సేకరించి పరీక్షలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే రాధాకృష్ణ వెల్లడించారు.

# ఆపదలో ఉన్నపేదవారికి సీఎం రిలీఫ్ ఫండ్ అభయ హస్తం

**- 51 మందికి రూ.29,88,474ల చెక్కులు అందించిన ఎమ్మెల్యే బొలిశెట్టి**





**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** సిఎం రిలీఫ్ ఫండ్ పేదవారికి అండగా నిలుస్తుందని రాష్ట్ర విప్, బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 51 మంది లబ్ధిదారులకు రూ. 29,88,474 చెక్కులను ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ఆదేశాల మేరకు కార్యకర్తలు, నాయకుల అందించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం మానవ ధర్మమని, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి అన్ని సంక్షేమ పథకాలు కూటమి ప్రభుత్వం అందిస్తుందన్నారు. సిఎం రిలీఫ్ ఫండ్ కింద ఏ నియోజకవర్గంలోనూ లేని విధంగా తాడేపల్లిగూడెం నియోజక ప్రజల శ్రేయస్సు కొరకు ఎమ్మెల్యే సొంత ఖర్చులతో రిలీజ్ చేయించిన సీఎం రిలీఫ్ ఫండ్ ఇప్పటివరకు 433 మందికి రూ 3 కోట్ల 40 లక్షలను పేద ప్రజలకు అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రూరల్ మండలం అధ్యక్షులు అడపా ప్రసాద్, పెంటపాడు మండల అధ్యక్షులు పుల్ల బాబి,ఉభయ గోదావరి జిల్లాల జనసేన పార్టీ కో-ఆర్డినేటర్ కసిరెడ్డి మధులత ,పాలూరి వెంకటేశ్వరరావు,వాడపల్లి సుబ్బరాజు,యేరుబండి సతీష్,రామ్ లక్ష్మణ్ సోదరులు,అడ్డగర్ల సూరి, కొవ్వూరి లక్ష్మణ్ రెడ్డి, చామన సురేష్ గుండు మోగుల సురేష్,వెజ్జురత్నకుమారి తాడేపల్లిగూడెం పెంటపాడు మండలాల సర్పంచులు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గౌతమి విద్యాసంస్థల్లో క్యాన్సర్‌పై అవగాహన






**నరసాపురం,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని గౌతమి విద్యా సంస్థల ఆధ్వర్యంలో రొమ్ము క్యాన్సర్, గర్భకోశ క్యాన్సర్‌పై మహిళల్లో అవగాహన, నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. గురువారం జరిగినఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా నాయకర్ మాట్లాడుతూ మహిళల ఆరోగ్య సంరక్షణ అత్యంత ప్రాధాన్యం కలిగిన అంశమని, సమాజ అభివృద్ధికి ఆరోగ్యవంతమైన మహిళలు ముఖ్యమైన పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు. రొమ్ము క్యాన్సర్, గర్భకోశ క్యాన్సర్ వంటి వ్యాధులు తొలిదశలోనే గుర్తిస్తే పూర్తిగా నయమవుతాయని, ప్రతి మహిళా ఆరోగ్య పరీక్షలను నిర్లక్ష్యం చేయకుండా తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు. క్యాన్సర్‌పై ఉన్న అపోహలను తొలగించి, గ్రామీణ స్థాయిలో కూడా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం చాలా అవసరమని ఆయన అన్నారు. ఇటువంటి ప్రజా ప్రయోజన కార్యక్రమాలు చేస్తున్న గౌతమి విద్యా సంస్థ యాజమాన్యంను వారి సేవలను బొమ్మిడి నాయకర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు మహిళలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు, వైద్య నిపుణులు క్యాన్సర్ నివారణ చర్యలు, ఆరోగ్యకరమైన జీవన విధానంపై సూచనలు అందించారు. గౌతమి విద్యా సంస్థ యాజమాన్యం, వైద్య సిబ్బంది, విద్యార్థులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఎరువుల భారం రైతులపై వేయవద్దు



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ఎరువులపై సబ్సిడీ కొనసాగించేందుకు నిరాకరించడంతో ఎరువులు కంపెనీలు ఆ మేరకు ధరలు పెంచి రైతుల మీద భారం వేసే దిశగా చర్యలు తీసుకుంటున్నాయని,ఈ పరిణామంతో కాంప్లెక్స్ ఎరువులు 50 కేజీల బస్తాపైన రూ.50 నుండి 100 వరకు భారం రైతులపై పడుతుందని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కే శ్రీనివాస్ ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం జంగారెడ్డిగూడెంలోని ప్రజా సంఘం కార్యాలయంలో ఎరువుల ధరలు రైతులపై భారం అనే అంశంపై జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎరువుల భారం రైతులపై వేయొద్దు - కేంద్ర ప్రభుత్వం రాయితీ ఇవ్వాలని జిఎస్టి తగ్గింపు ప్రయోజనం రైతులకా, ఎరువుల కంపెనీలకా అని రైతు సంఘం ప్రశ్నిస్తుందన్నారు.ఈ సమావేశంలో రైతు సంఘం మండల కార్యదర్శి బొడ్డు రాంబాబు,ఉపాధ్యక్షులు బోడిక రామచంద్రరావు,తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ మద్యానికి కేరాఫ్ అడ్రస్ జగన్మోహన్ రెడ్డి

**కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా చర్యలు ..ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వెల్లడి**



**పెదపాడు,మేజర్‌న్యూస్ :** పెదపాడు గ్రామంలోని మద్యం దుకాణం వద్ద కూటమి ప్రభుత్వం ప్రారంభించిన ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్‌పై గురువారం సాయంత్రం మద్యం వినియోగదారులకు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అవగాహన కల్పించారు. మాజీ సీఎం జగన్ అవినీతి, అక్రమాలను, పాపాలను ఎదుటి వారిపై నెట్టడంలో జగన్ అండ్ కో పి.హెచ్. డి చేశారు. నకిలీ మద్యం విషయంలో ఏనుగుల మేతకు చీమల మేతకు ముడిపెట్టాలని వైసీపీ నాయకులు కుట్రలు చేస్తున్నారు. గత ఐదేళ్లు లిక్కర్ మాఫియా నడిపి రూ.3500 కోట్లు దోచుకున్న విషయాన్ని ప్రజల దృష్టి మళ్లించడానికి జగన్ కుట్రలకు ప్లాన్ చేశాడన్నారు. అందులో భాగంగానే చిత్తూరు జిల్లా ములకల చెరువు, ఇబ్రహీంపట్నం నకిలీ మద్యం అంశం.కూటమి ప్రభుత్వం ప్రతిష్టను దెబ్బతీయాలని ఉద్దేశ్యంతోనే కుట్ర పూరితంగా కల్తీ మద్యం ఫార్ములా ను తాడేపల్లి ప్యాలెస్ లో తయారు చేశారు. అందులో భాగంగా సెప్టెంబర్ 24న ఆఫ్రికాకు వెళ్లేందుకు టికెట్ బుక్ చేసుకున్నా జనార్ధనరావును 23వ తేదీన జోగి రమేష్ ను ఇంటికి ఇంటికి పిలిపించుకున్నారు. జనార్ధనరావు, జోగి రమేష్ చిన్ననాటి స్నేహితులు కావడంతో నకిలీ మద్యానికి పక్కా ప్రణాళికలు రచించారని చింతమనేని అన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు. కల్తీ మద్యం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎన్నికల సమయంలో వైసీపీ నుండి టీడీపీలోకి చేరిన దాసరి పల్లి జయచంద్ర రెడ్డి, కట్టా సురేంద్ర నాయుడులను వెంటనే పార్టీ నుండి సస్పెండ్ చేసి, తగిన విచారణ చేపట్టాలని నిర్ణయించడం జరిగిందని చింతమనేని వివరించారు.గతంలో విజయవాడలో వైసీపీ నాయకుడు మల్లాది విష్ణుకు చెందిన బార్ లో కల్తీ మద్యం తాగి 6గురు చనిపోతే అదే మల్లాది విష్ణుకు 2019 అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ టికెట్ ఇచ్చింది జగన్ రెడ్డి కాదా? పార్టీ నుంచి ఎందుకు సస్పెండ్ చేయలేదని ప్రశ్నించారు.జగన్ పాలనలో జంగారెడ్డి గూడెంలోనే కల్తీ నాటుసారాతాగి27మందిపేదల ప్రాణాలుపోతే కనీసం పోస్టు మార్టమైనా చేయలేదు.విచారణ జరపకుండా కేసును తప్పుదారి పట్టించారని అన్నారు. నకిలీ మద్యం కేసు పేరుతో రాష్ట్రంలోఅలజడి, అశాంతి సృష్టించాలని.. దానిపై శవరాజకీయాలు చేయాలని జగన్ అండ్ కో చూస్తు న్నారు. వైసీపీ హయాంలో మద్యం రేట్లు పెంచడం వల్ల మద్యానికి బానిసైన వ్యక్తులు శానిటైజర్ తాగి 48మంది చనిపోయారు. ఏలూరులో ఒకరు చనిపోతే విచారణ చేయించామని, కల్తీ మద్యం తాగలేదని రుజువైందని అన్నారు.